


# నవభూమి

## పాలమూరు

అనుబంధం

09 మార్చి ,2025 ఆదివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


### మహిళా సాధికారికతోనే

# సమాజ అభివృద్ధి

- పోలీసుశాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయం
- అన్ని రంగాల్లోనూ అతివలదే పోటీ, వారికి ఎవరు రారు సాటి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**వనపర్తి మార్చి 08(నవభూమి ప్రతినిధి):**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎస్పీ మహిళ పోలీసు అధికారులకు, సిబ్బందికి ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, మహిళా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పీ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మహిళలు ఏదో ఒక్క రంగంలో అని కాకుండా, విద్య, వైద్య ,పారిశ్రామిక, అంతరిక్ష ఇలా అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు. మహిళలు బయటకు రానికాలంలో రుద్రమదేవి లాంటి వారు రాజ్యాలను పాలించారని, సరోజని దేవి లాంటి వారు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని, మహిళలకు రాజకీయాలు అంటే తెలియని కాలంలో ఇందిరగాంధీ దేశాన్ని పాలించారని అన్ని రంగాల్లోనూ మహిళలదే పోటీ అని, వారికి ఎవరు సాటి రారని కీర్తించారు. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ, ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. పురుషుల కన్నా మహిళకే పట్టుదల ఎక్కువ అని, కృషితో ఉద్యోగాలలో, ఇతర రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలీస్ శాఖలోశాంతి భద్రతల విషయంలో ఎస్సై నుండి హెూమ్ గార్డ్ అధికారి వరకు మహిళ అధికారులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత తోటే అభివృద్ధి సాధ్యం అని, ప్రతి ఒక్క మహిళ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, షీ టీమ్ ఎస్సై అంజద్, శిక్షణ ఎస్సైలు హిమబిందు, దివ్యశ్రీ, భరోసా సెంటర్ కోఆర్డినేటర్, శిరీష, సిబ్బంది, మహిళ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### మహిళా సాధికారికత కోసం

# మహిళలు పోరాడాలి

- శ్రామిక మహిళల పోరాటంతోనే హక్కులు
- కళావతమ్మను మహిళా నేతలు శాలువాతో ఘనసత్కారం




**వనపర్తి మార్చి 08(నవభూమి ప్రతినిధి):** శ్రామిక మహిళల పోరాటంతోనే మహిళలకు హక్కులు వచ్చాయని ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కళావతమ్మ, వనపర్తి జిల్లా అధ్యక్షులు కృష్ణవేణి అన్నారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేతేపల్లి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీగా పనిచేసిన కళావతమ్మను మహిళా నేతలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రపంచం పలు దేశాల్లో కారా?నాలు, షాపుల్లో పనిచేసే శ్రామిక మహిళలు ఓటు హక్కు కోసం, 8 గంటల పరిధిలో కోసం, సమాన వేతనం కోసం అనేక ఏళ్లుగా పోరాటం సాగించి విజయం సాధించారన్నారు. 1975 మార్చి 8ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. నాటి నుంచి ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి దశాబ్దాలు గడిచినా నేటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదన్నారు. 8 గంటల పని దినం సాధించుకున్నా, మళ్లీ 12 గంటలకు పెంచాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత లేదన్నారు. హత్యలు అత్యాచారాలు వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. మహిళా సాధికారికత కోసం మహిళలు పోరాడాలని అందుకు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మహిళల హక్కుల కోసం జరిగిన ప్రపంచ పోరాటాలు, విజయాలను వివరించారు. జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, కల్పన నాయకులు శ్రీదేవి, చెన్నమ్మ, అంజనమ్మ, వెంకటమ్మ, జయశ్రీ, సుమిత్ర, లావణ్య, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో మహిళల పాత్ర అమూల్యమైనది

**పిల్లల్ని మంచి సంస్కారవంతులుగా తయారు చేయాల్సిన బాధ్యత ప్రధానంగా తల్లులపైనే ఉంది**

**వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**












**వనపర్తి మార్చి 08(నవభూమి ప్రతినిధి):** సమాజంలో మహిళల పాత్ర అత్యంత అమూల్యమైనదనీ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం వనపర్తి విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పురాణ చారిత్రక కాలలలో మహిళలు తమ సంతానాన్ని రాజనీతిజ్ఞులుగా, మహాయోధులుగా తీర్చిదిద్దిన విధానాన్ని వివరించారు. నేడు తల్లిదండ్రులు పిల్లల్ని గారాబం చేస్తూ చెడు అలవాట్లకు కారకులవుతున్న విషయాన్ని ఆయన గుర్తుకు చేశారు. పిల్లల్ని మంచి సంస్కారవంతులుగా తయారు చేయాల్సిన బాధ్యత ప్రధానంగా తల్లులపైనే ఉందని ఎస్పీ పేర్కొన్నారు. అరవై మందికి పైగా మహిళలను ఎస్పీ రావుల గిరిధర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు తిరుపతయ్య, యాదగిరి, బ్రహ్మాచారి, బైరోజు చంద్రశేఖర్, సూర్యనారాయణ, గణేష్, నరసింహ, భాస్కర్, రవి, గిరిరాజాచారి, గోపి, మాజీ కౌన్సిలర్లు అలివేలమ్మ, జ్యోతి, కల్పన, సుకన్య, సువర్ణదేవి, సుజాత, శారద తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పవిత్రతను కాపాడుకుందాం

- ఆలయాలు, ప్రార్థన స్థలాల పవిత్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత
- శ్రీరంగాపురం రంగనాథ ఆలయంలో శ్రమదానం చేసిన ఎస్పీ
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్









**వనపర్తి మార్చి 08(నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శనివారం ఉదయం శ్రీ రంగనాథ ఆలయాన్ని సందర్శించి, పోలీసు సిబ్బంది, నిస్వార్థ స్వచ్ఛందసంస్థ సభ్యులు, ఆలయ సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాలలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ గుడి గోపురాలు, ప్రార్థన స్థలాలు, మన వారసత్వ సంపదలని పేర్కొన్నారు. దాదాపు నాలుగు వందల సంవత్సరాల చారిత్రక నేపథ్యం గల శ్రీరంగాపురం శ్రీరంగనాథ ఆలయాన్ని వనపర్తి సంస్థాన పాలకులు అష్ట భాష బహిరీ గోపాలరావు నిర్మించగా రాణి శంకరమ్మ మరింత అభివృద్ధి పరిచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రకృతి సిద్ధంగా ఎంతో ఆహ్లాదకర వాతావరణం, పెద్ద జలాశయం, అద్భుత శిల్ప సంపద గల ఈ ఆలయం వనపర్తి జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పర్యాటక కేంద్రంగా వెలుగొందుతుందని ఆయన అన్నారు. త్వరలో రథోత్సవం, జాతర జరగబోతున్న ఈ ఆలయ క్షేత్రాన్ని భక్తులతో పాటు గ్రామస్తులు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఆలయ పవిత్రతను కాపాడాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు.

## ఘనంగా అంతర్జాతీయ

# మహిళా దినోత్సవం వేడుకలు

- టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్
- మహిళాలకు శాలువాతో ఘనసత్కరం

**వనపర్తి మార్చి 08(నవభూమి ప్రతినిధి):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారంగా వనపర్తి పట్టణంలోని శనివారం 21 వ వార్డు నాయకులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వనపర్తి పట్టణం ఎస్సీ వాడ 21వ వార్డు కర్రెమ్మ గుడి దగ్గర మహిళా కమిటీ హాల్ లో శనివారం 21 వ వార్డు నాయకులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వనపర్తి జిల్లా ఎస్సీ విజిలెన్స్ మెంబర్ గంధం నాగరాజు, మహిళా సంఘాల ఆర్పీలు కాకులోరం పద్మ, గంధం లీలా జ్యోతి గంధం రవి, ఈరపోగు అంజి అందరు కలిసి మహిళలకు శాలువాలతో సన్మానం చేసి, కేక్ కట్ చేసి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.





ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# శ్రీ చంద్రగిరి చెన్నకేశవ స్వామి జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**దామెర నవభూమి :** మండలంలోని కోగిల్వాయి గ్రామంలో ఈ నెల 12వ తేదీ బుధవారం నుండి 27వ తేదీ గురువారం వరకు జరిగే శ్రీ చంద్రగిరి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు, కల్యాణానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇవాళ ఆవిష్కరించారు. జాతరలో విద్యుత్, త్రాగునీటి ఏర్పాట్లను చేయాలని, వివిధ ప్రాంతాల నుండి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలయ ప్రదేశంలో చలువ పందిళ్ళు వేయాలని సూచించారు. శ్రీ చంద్రగిరి చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



# ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను, వివాదాలను పరిష్కరించుకోవచ్చు

**లోక్ అదాలత్ ఏడు బెంచ్ ల ద్వారా మొత్తం 6,266 కేసులను పరిష్కరం**

**2,663 క్రిమినల్ కేసులు కాగా, 8 సివిల్ కేసులు, 3,595 ప్రీ లిటిగేషన్ కేసులు**

**వనపర్తి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్. సునీత**

**వనపర్తి మార్చి 08(నవభూమి ప్రతినిధి):** ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశమని వనపర్తి జిల్లా జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్. సునీత అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన న్యాయమూర్తి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను, వివాదాలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, కోర్ట్ ఫీజు కూడా వాపస్ పొందవచ్చు అని చెప్పారు. ఏదైనా కేసు ఒకసారి లోక్ అదాలత్ పరిష్కారం అయ్యింది అంటే అది శాశ్వతంగా పరిష్కారమైనట్లేనని చెప్పారు. నేటి లోక్ అదాలత్ ఏడు బెంచ్ ల ద్వారా మొత్తం 6,266 కేసులను పరిష్కరించినట్లు న్యాయమూర్తి చెప్పారు. వాటిలో 2,663 క్రిమినల్ కేసులు కాగా, 8 సివిల్ కేసులు, 3,595 ప్రీ లిటిగేషన్ కేసులో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజనీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కె.కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.రవి కుమార్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వై.జానకి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.శ్రీలత, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.










## మహిళలకు పూర్తి సమానత్వం

# స్వేచ్ఛ హక్కులు ఉండాలి

- బిఆర్ఎస్ పార్టీ వనపర్తి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు
- మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి
- మహిళలు అత్యున్నత స్థాయికి ఎదగాలి
- ముఖ్యఅతిథిగా సింగిరెడ్డి వాసంతి

**వనపర్తి మార్చి 08(నవభూమి ప్రతినిధి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వనపర్తి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సింగిరెడ్డి వాసంతి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని మహిళలకు పూర్తి సమానత్వం స్వేచ్ఛ హక్కులు ఉండాలని, రాజకీయ రంగంలో కూడా మహిళలు అత్యున్నత స్థాయికి ఎదగాలని అన్నారు, ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలోని సీనియర్ సిటిజన్ మహిళలకు ఘనంగా సన్మానం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు వి.దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణానికి చెందిన గోనెల పార్వతమ్మ, వల్లపు రెడ్డి కమలమ్మ,గోనెల బుచ్చమ్మ,



రామేశ్వరమ్మ, చంద్రమలను మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రేస్వామి, మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, గోనెల సహదేవుడు పాల్గొనడం జరిగింది.

# కంచిరావుపల్లిలో మెగా రక్తదాన శిబిరం

- జ్ఞాపకార్థం బ్లడ్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆవేదన వ్యక్తం
- విద్యార్థులందరూ రక్తదానం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు
- ముఖ్యఅతిథిగా విజయకుమార్ శర్మ (భార్య) సతీమణి హేమలత

**వనపర్తి మార్చి 08(నవభూమి ప్రతినిధి):** కీ”శే ఓరుగంటి విజయకుమార్ శర్మ (తెలుగు పండిత్) 5వ వర్ధంతి సందర్భంగా నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కంచిరావుపల్లిలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయకుమార్ శర్మ (భార్య) సతీమణి హేమలత పాల్గొనడం జరిగింది. హేమలత మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధంగా ముందుకు వచ్చి వారి జ్ఞాపకార్థం బ్లడ్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ కూడా రక్తదానం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ రాధ యాదగిరి,నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్, ఎల్లారెడ్డి,సునీత, శివ, మహేష్, కమార్, అశోక్, వినోద్, విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది.



# మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలి

- మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలి
- పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి

**వనపర్తి మార్చి 08(నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల వారు వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలని,మహిళలు ఉన్నత చదువులు చదివి, అన్ని రంగాల్లో రాణించాలని మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మున్సిపల్ మహిళా కార్మికులను శాలువాతో ఘనంగా సత్కరించారు. సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మాజీ కౌన్సిలర్ అక్కమ్మ, పెబ్బేరు పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు, సంఘం సభ్యులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు మహిళా సంఘం సభ్యులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతను అనివార్యంగా గుర్తించాలి

**గద్వాల నవభూమి :** పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తు న్న మహిళలకు సాధికారతను కల్పించడం నేటి సమాజానికి అనివార్యమని ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్ర వారం పట్టణంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవ మ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రిన్సిపా ల్ మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఉన్న ప్రాముఖ్యతను విద్యార్థినులకు ప్రిన్సిపాల్ వివరించారు. కళాశాల ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమె న్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్(సఖి) ఇన్‌చార్జి శోభారాణిని ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**నారాయణపేట, నవభూమి :** మహిళలు భయం వీడి అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. రాజకీయాల్లో మహిళా ప్రాధాన్యం? మహిళలకు ఇళ్లల్లో, బయట కూడా ప్రాధాన్యం ఉంటుంది. మహిళలు ఇంటిని చక్కదిద్దుకుంటూనే రాజకీ యాలు చూసుకుంటున్నారు. ప్రతీ మహిళ అన్నివిధాలుగా ఆలోచించి ముందడుగు వేయాలి. దాంతో సత్ఫలితాలు సాధించడం సులభమవుతుంది. సమస్యలు ఏమైనా ఎదుర్కొంటున్నారా? ఇప్పటివరకు పార్టీ పరంగా కాని, ఎమ్మెల్యే పరంగా ఎలాంటి సమస్యలు లేవు. అంతా సాఫీగా కొన సాగు తోంది. ప్రజాసేవే పరమావధిగా, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. మహిళల సంక్షేమం కోసం చేస్తున్న కృషి ఏంటి? నారాయణపేట నియోజకవర్గానికి మహిళా శాసన సభ్యురాలిగా కొనసాగేందుకు ప్రజలు ఆశీర్వదించి గెలిపిం చారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా, ప్రజా సంక్షేమ మే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ముఖ్యంగా దేశం లోని మొదటి పెట్రోల్‌బంక్ జిల్లా మహిళా సమాఖ్య ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ఫిబ్రవరి 21న ప్రా రంభించుకోవడం ఆనందాన్ని ఇచ్చింది. మహిళా సంక్షే మమే లక్ష్యంగా రెండు సోలార్ పవర్ వన్‌మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తి పవర్ ప్లాంట్లు నియోజకవర్గంలో మహిళా సంఘాలకే అప్పగిస్తున్నాం. రాజకీయాల్లోకి కొత్తగా రావాలనుకున్న మహిళలకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు? మహిళలు ముందుగా భయం వీడి రాజకీయాల్లోకి రావాలి. తాను చిన్న వయస్సులోనే రాజకీయంలో వచ్చేముందు కాస్త భయం వేసింది. వచ్చిన తర్వాత పోయింది. రాబోయే రోజుల్లో మహిళలకు రాజకీయాల్లో మూడింతలు ప్రాధాన్యత పెరుగు తుంది. మహిళలు ధైర్యంతో రాజకీ యాల్లోకి రావాలి.

## మహిళలు ఎందులోనూ తక్కువ కాదు

**గద్వాల నవభూమి :** ప్రస్తుల సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి టి.లక్ష్మి అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడుతూ రాణిస్తున్నారని, అనేక మంది మహిళలు రాణిస్తూ దేశంలో ఉన్నతస్థాయికి చేరుకున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు ఎందులోనూ తక్కువ లేరని, అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతమ్మ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజేందర్, సిబ్బంది ఉన్నారు.

## మహిళలు శ్రమజీవులు
# వారిని గౌరవించడం మన బాధ్యత

◆ సమాజ నిర్మాణంలో మహిళలది ప్రధాన పాత్ర ◆ మహిళను ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషులపై ఉంది
◆ అవకాశాలువస్తే మహిళలు అద్భుతాలుసృష్టిస్తారు ◆ మాజీవ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి









**వనపర్తి మార్చి 08(నవభూమి ప్రతినిధి):** మహిళా దినోత్సవం సందర్భంగా మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సింగిరెడ్డి వాసంతి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ అధ్యక్షతన ఘనంగా మహిళలతో కలసి ఉత్సవాలు నిర్వహించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మహిళా వయోవృద్దులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బిఆర్ ఎస్ మాజీ మహిళా ప్రజాప్రతినిధులను వాసంతి సన్మానించారు. మహిళతో కలసి వాసంతి కేక్ కట్ చేసి అందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. నిరంజన్ రెడ్డి వృద్ధులకు స్వయంగా వడ్డించి బోజనాలు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలి అని ప్రభుత్వాలు కూడా ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళను ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషులపై ఉన్నదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మహిళలకు ప్రాధాన్యత కలిపించి వారు స్వయంగా ఎదిగేందుకు కృషి చేశారని అన్నారు. సింగిరెడ్డి వాసంతి మాట్లాడుతూ కెసిఆర్ మహిళలకు కళ్యాణ లక్ష్మి,వడ్డీలేని రుణాలు,కెసిఆర్ కిట్టు, ప్రసూతి దావఖానలు ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతికి తోడ్పడ్డారని అన్నారు. నా ఎదుగుదలలో నా భర్త నిరంజన్ రెడ్డి ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు. మహిళల నాయకులు డాక్టర్ నిర్మల, మహిళా అధ్యక్షురాలు నాగమ్మ, నందిమల్ల శారద, ప్రమీలమ్మ, సుదర్శనమ్మ, మణెమ్మ, శివమ్మ, ఈశ్వరమ్మ, గోవిందమ్మ, షేమిం మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి ఓడిపోవడం దురదృష్టకరం అని అభివృద్ధి ఆగిపోయిందని వాపోయారు. రైతు బంధు,రైతు రుణ మాఫీ,ఫించన్లు ఆగిపోయి నానావస్థలు పడుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మహిళల అభివృద్ధికి నిరంజన్ రెడ్డి కృషి చేశారని వారిని వచ్చే ఎన్నికలలో గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేస్తామని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు సంధ్య తిరుపతయ్య, ఉంగ్లమ్ అలేఖ్య,భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, జిల్లా నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, వనం రాములు,రాళ్ళ కృష్ణయ్య, కృష్ణా నాయక్, రఘుపతి రెడ్డి, మాణిక్యం, దిలీప్ రెడ్డి, జగన్నాథం నాయుడు, గంధం పరంజ్యోతి, చిట్యాల రాము,గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్,బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజంలో స్త్రీల పాత్ర చాలా కీలకం

**కరీమాబాద్, నవభూమి :** మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కమాండెంట్ ఎం.ఐ. సురేష్ (అడిషనల్ కమాండెంట్) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కమాండెంట్ బెటాలియన్‌లోని మినిస్ట్రీయల్ స్టాఫ్‌లోని మహిళలను, బెటాలియన్‌లో విధులు నిర్వహించే మహిళలను సన్మానించి, వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అడిషనల్ కమాండెంట్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. అలాగే నేటి సమాజంలో స్త్రీల పాత్ర చాలా కీలకంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ క్రిష్ణ ప్రసాద్, వీరన్న , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజి రెడ్డి,కిరణ్, రవి, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్, అశోక్, అధికారులు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

అడిషనల్ కమాండెంట్ ఎంఐ సురేష్

